# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 5 | సంపుటి : 01 - సంచిక 161 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | శుక్రవారం 13- 9 - 2024 | వెల - 2

Digital Edition


**కాలువలు, డ్రెయిన్లలో పూడిక తీయిస్తాం**

**మీరు ఇచ్చిన అధికారమే ఇది**

**మీకోసం ఏదైనా చేయడానికి సిద్ధం**

**గత ప్రభుత్వ పాపాలు ప్రజలకు శాపాలు**

**రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి**

కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రులు పార్థసార?థి, నిమ్మల, కలెక్టర్ వెట్రి సెల్వి, ఎంపీ పుట్టా, ఎమ్మెల్యేలు చింతమనేని, చంటి, కామినేని

వరదలో నష్టపోయిన ఏ ఒక్కరికి లోటు రానివ్వను : ఏలూరులో సీఎం చంద్రబాబు

ఏలూరు రిపబ్లిక్ న్యూస్: 2లో

## ఏపీ మంత్రి సంధ్యారాణికి తృటిలో తప్పిన పెను ప్రమాదం...?



**విజయనగరం జిల్లా: సెప్టెంబర్ 12**

రాష్ట్ర గిరిజనుల శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి

2లో



# అందరిని ఆదుకుంటా..

## ఏలేరు ఆధునికీకరణను జరగకపోవడం వల్లే ఇంతటి విపత్తు



**కాకినాడ, సెప్టెంబర్ 12:** ఏలేరు వరదతో వందల ఎకరాల్లో నష్టం జరిగిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ఏలేరు ఆధునికరణ జరగకపోవడం, పూడిక తియ్యకపోవడం వల్లే ఇంతటి విపత్తు ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి పంట వేసి నష్టపోయారన్నారు. ప్రతి ఎకరాకు 30వేల చొప్పున రైతు ఖర్చు పెట్టాడని తెలిపారు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.

దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయంలో ఏలేరు ఆధునీకరణకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభు త్వాలు ఏలేరు ఆధునీకరణను విస్మరించాయని విమర్శించారు. జగన్ ఏలేరు ఆధునికరణను చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.


## బాలినేని నిజంగానే వైసీపీతో కటీఫ్‌కి సిద్ధమయ్యారా?



వైసీపీ నేత బాలినేని మళ్లీ అలకపాన్పు ఎక్కారట. ఎప్పటికప్పుడు పార్టీకి రాజీనామా అంటూ బెదిరించే బాలినేని ఈసారి కచ్చితంగా బైబై చెప్పేస్తానని తన అనుచరులతో చెబుతున్నారట.. పార్టీ మారడం ఖాయమే కానీ, కచ్చితమైన డేట్ మాత్రం ఇప్పుడే చెప్పనని మడతేస్తుండటమే తాజా ట్విస్టు.. బాలినేని షరా మామూలుగానే ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారా? లేక నిజంగానే వైసీపీతో కటీఫ్‌కి సిద్ధమయ్యారా? అసలు వైసీపీ వీడతారని ప్రచారమెందుకు? సొంత కుటుంబాన్ని కాదని వేరు కుంపటి పెట్టే సాహసం ఎందుకు చేయబోతున్నారు? బాలినేని కటీఫ్ కథలో నిజానిజాలేంటి?

2లో

## రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై కసరత్తు



**గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఏర్పాటుకు ప్రోత్సాహం**

**హార్టికల్చర్, ఆక్వా పంటలకు ఫుడ్ ప్రాసెసింగ్ కు సహకారంతో రైతులకు లబ్ధి**

**వ్యవసాయ ఉత్పత్తులకు ఆహార శుద్ధి ద్వారా విలువపెంపు**

**ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

2లో

**అమరావతి:- రిపబ్లిక్ న్యూస్:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి...పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి..వాటికి చేయూతను ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతిగతిన పూర్తి చేసి...వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రలమ ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్క్ లు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ధి చేకూర్చామో...అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు.

## త్వరలోనే ఆపరేషన్ బుడమేరు..!

త్వరలోనే ఆపరేషన్ బుడమేరును ప్రారంభిస్తామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. భవిష్యత్తులో బుడమేరు వల్ల విజయవాడకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని, వరద పోటెత్తకుండా చర్యలు చేపడతామని మంత్రి నిమ్మల తెలిపారు. రిటైనింగ్ వాల్ కూడా కట్టి భవిష్యత్తులో 35వేల క్యూసెక్కుల నీరు వెళ్లే విధంగా లైనింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొల్లేరు ఆక్రమణలపైనా దృష్టి పెడతామన్నారు మంత్రి నిమ్మల. నేరుగా వరద నీరు కొల్లేరు వెళ్లే విధంగా ఆపరేషన్ బుడమేరు తొందరలోనే ప్రారంభిస్తామని, భవిష్యత్తులో బెజవాడకు బుడమేరు భయం లేకుండా చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి నిమ్మల వెల్లడించారు.

”బుడమేరుకు మూడు గండ్లు పడి పెద్ద ఎత్తున వరద నీరు విజయవాడ సిటీని చుట్టుముట్టింది. ఆ సమయంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాం. ఓవైపు వాతావరణం సహకరించకపోయినా, మరోపక్క బుడమేరు ప్రవాహం పెరుగుతున్నా.. పరిస్థితులను ఎదుర్కొని వారం రోజుల పాటు కష్టపడి రాత్రి పగలు పని చేశాం. విజయవంతంగా గండ్లు పూడ్చాం. ఇటువంటి గండ్లను పూడ్చడం మీ వల్ల మాత్రమే సాధ్యమైందని మిలటరీ వాళ్లు సైతం ఏపీ ప్రభుత్వాన్ని అభినందించారు.

అత్యవసరంగా గండ్లను పూడ్చే సమయంలో టన్ను నుంచి 2 టన్నుల బరువు ఉండే రాళ్లను వాడాము. భవిష్యత్తులో మరోసారి వరద ముప్పు లేకుండా పనులు చేస్తాం. రాబోయే రోజుల్లో బండ్ ను మరింత పటిష్టం చేస్తాం. ఎప్పుడు వరదలు వచ్చినా అదే ప్రాంతాల్లో గండ్లు పడుతున్నాయి. అక్కడ గండ్లు పడకుండా పటిష్టం చేస్తాం. రిటైనింగ్ వాల్ కూడా కట్టి భవిష్యత్తులో 35వేల క్యూసెక్కుల నీరు కూడా వెళ్లే విధంగా లైనింగ్ చేయాల్సిన అవసరం ఉంది. కొల్లేరు ఆక్రమణలపైనా దృష్టి పెడతాం. నేరుగా నీరు కొల్లేరు వెళ్లే విధంగా ఆపరేషన్ బుడమేరు తొందరలోనే ప్రారంభిస్తాం. బుడమేరు విజయవాడకు దుఖ: దాయినిగా ఉంది. భవిష్యత్తులో బెజవాడకు బుడమేరు భయం లేకుండా చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది” అని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు.



## ఆ ఆరుగురు అదృష్టవంతులు ఎవరు? మంత్రివర్గ విస్తరణకు సీఎం రేవంత్ కసరత్తు..

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ టూర్ కాంగ్రెస్ నేతల్లో మంత్రి పదవులపై ఆశలు రేకెత్తిస్తోంది. ఇన్నాళ్లు పీసీసీ చీఫ్ నియామకమే క్యాబినెట్ విస్తరణకు అడ్డుగా భావించగా, ఇప్పుడు కొత్త సారథి రాకతో ఆ అడ్డు తొలగిపోయినట్లైంది. దీంతో మంత్రివర్గంలో ఎవరెవరిని తీసుకుంటారనే చర్చ మొదలైంది. ఢిల్లీ టూర్‌లో ఉన్న సీఎం అధిష్టానం నుంచి అనుమతి తీసుకుని మంత్రివర్గాన్ని విస్తరిస్తారని ప్రచారం జరుగుతోంది.

**కేబినెట్ మలి దశ విస్తరణపై ఫోకస్..**

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. 9 నెలలు గడిచిపోవడంతో మలి దశ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని అంటున్నారు. వరద నష్టంపై కేంద్ర సాయం కోరుతూ ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పనిలో పనిగా%ొ%. మంత్రివర్గ కూర్పుపై అధిష్టానం అనుమతి తీసుకుంటారని చెబుతున్నారు.

**ప్రభుత్వానికి సవాల్‌గా మారిన మంత్రి వర్గ కూర్పు..**

మొన్నటిదాకా సీఎం రేవంత్ రెడ్డి జోడు పదవులలో కొనసాగారు. పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడంతో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ బాధ్యతల నుంచి ఫ్రీ అయ్యారు. ఇక సాధ్యమైనంత తొందరగా మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఇన్నాళ్లు క్యాబినెట్ విస్తరణకు పీసీసీ చీఫ్ నియామకమే అడ్డుగా ఉండేది. సామాజిక సమీకరణల దృష్ట్యా ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే తర్జనభర్జన కొనసాగింది. ఇప్పుడు పీసీసీ పీఠముడి వీడిపోవడంతో మంత్రి వర్గ కూర్పు ప్రభుత్వానికి సవాల్‌గా మారిందంటున్నారు.



2లో




**పాడి కౌశిక్ రెడ్డి ఉదంతంపై ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్..**

**బతకడానికి వచ్చిన వాళ్లు అనే మాట ఎందుకు వాడారు?**

**దీనిపై కేసీఆర్ కుటుంబం క్షమాపణ చెప్పాలి**

**వారికి తెలియకుండా మాట్లాడి ఉంటే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి**

**రూల్స్ ప్రకారమే పీఏసీ ఛైర్మన్ పదవిని ప్రతిపక్షానికి ఇచ్చాం**

**2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ పీఏసీ ఛైర్మన్ గా ఎలా ఉన్నారు?**

**కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉండగా ఎంఐఎంకు పీఏసీ ఎలా ఇచ్చారు?**

2లో

## ఏపీ మంత్రి సంధ్యారాణికి తృటిలో తప్పిన పెను ప్రమాదం...?

— ప్రమాదం తప్పింది. ఆరికతోట సమీపంలో మంత్రి కాన్వాయ్ ప్రమాదానికి గురయ్యింది.

విజయనగరం జిల్లా రామభద్రపురంలో ఆరికతోట దగ్గర మంత్రి కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ వాహనం టైరు పేలింది.. దీంతో వాహనం అదుపు తప్పి మరో వ్యాన్‌ను ఢీకొట్టింది.మంత్రి వాహనం ఆ వెనుకే ఉంది..

ఈ ప్రమాదం నుంచి సంధ్యారాణి తప్పించుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ఎస్కార్ట్ సిబ్బందికిగాయాలయ్యాయి. ఇద్దరు ఎస్కార్ట్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని విజయనగరం పట్టణంలోని ఆస్పత్రికి తరలించారు. సాలూరు నుండి మంత్రి మెంటాడ మండలం పర్యటనకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది.వెంటనే మంత్రి సంధ్యారాణి దగ్గరుండి ప్రమాదంలో గాయపడిన పోలీస్ ఎస్కార్ట్ సిబ్బందిని అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.

## రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై కసరత్తు

పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా....అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. నిర్థేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే....ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే.....చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలని...వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్ ను ఇవ్వాల్సిన అవసరం ఉందని...దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లష్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.

**ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు**

రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్పత్తులకు...ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని....వాటిని ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆయా ప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప, పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సిఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబం క్షమాపణ చెప్పాలి!

బతుకుతెరువు కోసం వచ్చినోళ్లు అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దీనిపై కేసీఆర్ కుటుంబం క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. పీఏసీ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్ లకు తెలియకుండా కౌశిక్ రెడ్డి మాట్లాడితే పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

పార్టీ ఫిరాయింపులను పూర్తి స్థాయిలో చేసింది బీఆర్ఎస్ వాళ్లేనని, ఇప్పుడు తమకు నీతులు చెబుతున్నారని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేల వ్యవహారం కోర్టు, స్పీకర్ పరిధిలో ఉందని.. దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి భాషపై బీఆర్ఎస్ అధినేత స్పష్టత ఇవ్వాలన్నారు సీఎం రేవంత్.

## ఆ ఆరుగురు అదృష్టవంతులు ఎవరు? మంత్రివర్గ విస్తరణకు సీఎం రేవంత్ కసరత్తు..

**6 పదవుల కోసం భారీ పోటీ**

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలుపుకుని 11 మంది మంత్రులు ఉన్నారు. ఇంకా ఆరు ఖాళీలు ఉండగా, ఆశావహులు భారీ క్యూలో ఉన్నారు. ఎలాగైనా మంత్రి పదవి కైవసం చేసుకుని బుగ్గ కారులో తిరిగేయాలని తహతహలాడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దల ఆశీస్సుల కోసం హైదరాబాద్, ఢిల్లీ మధ్య చక్కర్లు కొడుతున్నారు. కులం, బలం, ప్రాంతం వంటి లెక్కలన్నీ వివరిస్తూ తమ అర్హతలను పరిశీలించాల్సిందిగా వేడుకుంటున్నారు. దీంతో ఆశావహుల్లో వడపోతకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధిష్టానంతో సంప్రదిస్తున్నట్లు చెబుతున్నారు.

అది కాంగ్రెస్ కండువా కాదు దేవుడి కండువా..! పార్టీ మారిన ఆ ఏడుగురు ఎమ్మెల్యేల సరికొత్త వాదన..

**మంత్రి పదవుల రేసులో ఉన్నది వీరే..?** ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరికీ ప్రాతినిధ్యం లేదు. ఈ విస్తరణలో ఆయా జిల్లాలకు కేబినెట్ ప్రాతినిధ్యం ఇవ్వాలని భావిస్తున్నారు సీఎం. దీంతోపాటు ఆరు బెర్తుల్లో రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశమిచ్చేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కేబినెట్ రేస్‌లో రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి వివేక్ సోదరులు, ఎద్మ బొజ్జు, ప్రేమ్‌సాగర్ రావు ఆశలు పెట్టుకున్నారు. ఇక నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డికి దాదాపు బెర్త్ కన్ఫామ్ అయ్యిందన్నది టాక్. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ పోటీ పడుతుండగా.. హైదరాబాద్ నుంచి దానం నాగేందర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. వీరిలో ఎవరికి హైకమాండ్ కటాక్షం దక్కుతుందన్న చర్చ సాగుతోంది.

## అందరిని ఆదుకుంటా..

'మీ కష్టాలు చూశా. ప్రతీ ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటా. ఎవరికి ఏ కష్టం వచ్చినా స్పందించడమే కాదు యంత్రాంగాన్ని ఆ దిశగా నడిపిస్తున్నా. మీకు ఏ లోటు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటా. ధైర్యంగా ఉండండి' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. బుధవారం కొల్లేరు ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించి వరద ముంపును పరిశీలిం చారు. ఏలూరులో తమ్మిలేరును వీక్షించి సీఆర్ రెడ్డి కళాశాల ఆడిటోరియంలో బాధిత రైతులు, ప్రజలతో సంభాషించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మారుతున్న పరిస్థితులతోపాటు వాతావరణ స్థితిగతులపై మనం కొంత అవగాహన పెంచుకోవాలి. క్లౌడ్ బరెస్ట్ జరుగుతోంది. మేఘాలు ఒక్కసారిగా ఉన్నఫలంగా ఒకేచోట వర్షిస్తాయి. అంతే అతి భారీ వర్షాలతో అంతా అల్లకల్లోలమే. విజయవాడ ఎగువున ఈ మధ్యన అదే జరిగింది. దాని ప్రభావమే ఎక్కడికక్కడ విధ్వంసం అని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థవంతంగా పనిచేసి ఎక్కడికక్కడ పరిస్థితిని అదుపులోకి తేగలిగామని, తాను వరద సహాయ చర్యల్లో స్వయంగా దిగితే ఐఏఎస్‌లు తన బాట పట్టా రని, ప్రజల కష్టాలను గుర్తించి సహాయం వేగవంతం చేయగలిగారని సీఎం కొనియాడారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ముందుగానే అవగాహన కోసం వరదలను సైతం మ్యాపింగ్ చేయదలిచామని, తద్వా రా ఎక్కడికక్కడ ముందస్తు చర్యలకు వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. బుడమేరు వరదకు రకరకాల వక్రభా ష్యాలు వల్లించడానికి జగన్ పత్రిక సాహసించిందంటూ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఇలాంటి సవాళ్లను తాము ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఒక్క వరదలే కాదు సమ స్య ఏదైనా దాని పరిష్కారం నిమిత్తం ముందు వరుసలో నిలిచేది మేమేనంటూ గత అనుభవాలను చెప్పుకొచ్చారు. తన హయాంలో రాయలసీమలో ముఠా నాయకులు లేకుం డా చేశామని, మత విద్వేషాలు లేకుండా మెరుగైన పాలన అందించామన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాల్లో తనపై బాంబుల దాడి చేసినా ప్రజల కోసం ప్రాణాలను సైతం పట్టించుకోకుండా ముందుకెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. ఒకప్పుడు హెలికాప్టర్ల ద్వారా సహాయ చర్యలు చేపట్టేవాళ్ళం. ఇప్పుడు సాంకేతికతను ఉపయోగించుకుని డ్రోన్ల ద్వారా ఆహార పదార్థాలను ఎక్కడికక్కడ మిద్దెల మీద ఉన్న వారికి అందించామని, ఇక ముందు సాంకేతికతను మరింత మెరుగుపరిచి ఉపయోగించుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

**రైతుల కోసం ఏమైనా చేస్తాం..**

గోదావరి జిల్లా ప్రజలతో నాకు మంచి అనుబంధం ఉంది. మొదటి నుంచి ఈ జిల్లాలు తమకు మద్దతుగా ఉన్నాయి. పోలవరం రాష్ట్రానికి ఓ వరంగా రూపుదిద్దాం. రైతుల కోసం రెండు పంటలకు నీరు ఇవ్వడానికి తగిన కార్యాచరణ రూపొందించుకుని ముందడుగు వేశాం. కాని గడిచిన ఐదేళ్లల్లో పోలవరం పనులన్నీ సర్వనాశనమయ్యాయి. రైతులు ఇబ్బంది పడ్డారని సీఎం అన్నారు. తాము రైతుల కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగానే ఉన్నామని, గతం కంటే ఇప్పుడు మెరుగ్గా పరిహారం పెంచుతున్నట్టు ప్రకటించారు. వరి రైతులను ఆదుకునేందుకు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఇవన్నీ మరో వారం తర్వాత కార్యరూపం దాలుస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి జిల్లా తాజా పరిస్థితులను సీఎం చంద్రబాబుకు వివరించారు.

**శభాష్.. మావాళ్లు గట్టోళ్లు**

పార్థసారథి, నిమ్మల, రఘురామకు ప్రశంసలు

ఒకవైపు తన సొంత నియోజకవర్గంలో వరద సహాయ చర్యల్లో పాలుపంచుకుంటూనే ఇంకోవైపు రాత్రికి విజయవాడ చేరుకుని తిరిగి సహాయ చర్యలు కొనసాగించడంలో అద్భుతమైన ప్రతిభ చూపారని మంత్రి పార్థసారథిని సీఎం ప్రశంసలతో ముంచెత్తారు. ఏలూరు జిల్లాలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు సహాయ చర్యలు ఎలా జరుగుతున్నాయో ఆరా తీస్తూ.. అవి క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో, లేదో సరిచూసుకున్నారని అభినందించారు. మరో మంత్రి నిమ్మల రామానాయుడు ఐదు రోజుల పాటు బుడమేరు గండిని పూడ్చేం దుకు నిద్రాహారాలు మాని శ్రమించారంటూ స్వయంగా మంత్రిని చూస్తూ అభినందనలు తెలిపారు. అధికారులు, సిబ్బంది తమ వంతు సహకారం అందిం చారన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వరద ప్రాంతాల్లో తమ ను ఆదుకున్న తీరును బాధితులు తమ మాటల్లో చెప్పినప్పుడు ప్రభాకర్‌ను చూస్తూ పరోక్షంగా అభినందనలు తెలిపారు.

**రఘురామ.. ది బెస్ట్**

తన నియోజకవర్గంలో డ్రెయి న్లలో పూడికలు తీయించేందుకు, రైతులను ఆదుకునేందుకు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు అద్భుతంగా వ్యవహరించారంటూ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. రైతుల నుంచి తనంతట తానుగా విరాళాలు సేకరించి నియోజకవర్గంలో అందరినీ చైతన్య వంతులను చేయడమే కాకుండా తాను చైతన్యమై వ్యవహరించారంటూ కీర్తించారు.

**యూత్ ఆఫీసర్స్.. వెరీగుడ్**

జిల్లాలో సమస్యలు ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో ఉత్తేజపూరితంగా పని చేస్తున్నారు. తక్షణం స్పందించి వేగంగా క్షేత్రస్థాయికి వెళ్తున్నారు. వరదల్లోను మీరంతా స్పందించిన తీరు బాగుంది. అంతా యూత్ కదా.. వెరీగుడ్ అంటూ సీఎం చంద్రబాబు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప శివకిశోర్‌తోపాటు మిగతా అధికారులు వరదల్లో విశేష కృషి చేయడమే కాకుండా కొల్లేరు అవుట్‌ఫాల్ డ్రెయిన్ అయిన ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద నీరు వెళ్లడానికి అవకాశంలేని తరుణంలోను కలెక్టర్, ఎస్పీలు స్వయంగా సాహసించి ఆ ప్రాంతానికి వెళ్లి తగు చర్యలు తీసుకోవడం సీఎం దృష్టికి వెళ్ళింది. యుద్ధ ప్రాతిపదికన వీరు స్పందించిన తీరును ముఖ్యమంత్రి పరోక్షంగా అభినందించారు. దీనికితోడు వరదలు వచ్చి నప్పుడు ఎవరైనా ప్రాణాంతక పరిస్థితులకు గురైనప్పుడు వారిని రక్షించేం దుకు వీలుగా తాము ఎలాంటి చర్యలు తీసుకుంటున్నామో ఎస్పీ శివకిశోర్ వీడి యో ద్వారా వివరించినప్పుడు ఎస్పీని స్వయంగా సీఎం అభినందనలతో ముంచెత్తారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన సీఎం

ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజీలో వరదపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. తడిసి ముద్దయిన వరి కంకులను సీఎం స్వయంగా పరిశీ లించి ఎలాంటి నష్టం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేదికపై నుంచే పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ వెట్రిసెల్వి సీఎంకు పూర్తిగా వివరించారు. సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు పార్థసారథి, రామా నాయు డు, ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, ఎమ్మెల్యేలు కె.రఘురామకృష్ణం రాజు, బడేటి చంటి, కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఘంటా మురళి, గన్ని వీరాంజనేయులు, రామరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, జనసేన నేత రెడ్డిఅప్పలనాయుడు, మేయర్ నూర్జహాన్, ఎస్పీ ప్రతాప శివకిశోర్, జేసీ ధాత్రిరెడ్డి, సీఆర్ రెడ్డి కళాశాల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్ పాల్గొన్నారు.

**తమ్మిలేరు పరిశీలన**

సీఎం చంద్రబాబు బుధవారం ఉదయం సీఆర్ఆర్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన తమ్మిలేరు బ్రిడ్జి వద్దకు వచ్చి రెండువైపులా తమ్మిలేరు కాల్వను పరిశీలించారు. ఇరిగేషన్ ఎస్ఈ దేవ ప్రకాశ్ సీఎంకు జిల్లాలోని కాల్వల సమాచారం అందించారు. కలెక్టర్ వెట్రిసెల్వి తమ్మిలేరు వరదల పరిస్థితిపై వివరించారు. ఆ కాల్వ వల్ల శనివారపుపేట కాజ్‌వే వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జోక్యం చేసుకుని తమ్మిలేరు పరిస్థితులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు.

**భారీ బందోబస్తు**

సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు వస్తున్నారని ఈనెల 10వ తేదీ అర్ధరాత్రి 1:30 ప్రాంతంలో జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందింది. కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రి రెడ్డి, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ కేపీఎస్ కిశోర్, సిబ్బంది కలిసి అర్ధరాత్రి నుంచి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో యుద్ధప్రా తిపది కన తెల్లవారేటప్పటికి సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లుచేశారు. ఉదయం 6 గంటలకల్లా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తులో అదనపు ఎస్పీ ఒకరు, ఐదుగురు డీఎస్పీలు, 20 మంది సీఐలు, 46 మంది ఎస్ఐలు, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు 450 మంది, హోంగార్డులు 145 మంది, స్పెషల్‌పార్టీ బృందాలు 105 మంది మొత్తం 964 మంది పోలీసులను వినియోగించారు. ముఖ్య మంత్రి హెలికాప్టర్ దిగుతున్న సమయంలోనే ట్రాఫిక్‌ను నిలుపుదల చేశారు. ఆయన తిరిగి మీటింగ్ హాలులోకి వెళ్లగానే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను విడిచిపెట్టారు.

## బాలినేని నిజంగానే వైసీపీతో కటీఫ్‌కి సిద్ధమయ్యారా?

**జగన్‌తో ఉన్న బంధుత్వం కారణంగా కొన్నాళ్లు వేచి చూశారు..**

వైసీపీలో సీనియర్ నేత.. మాజీ మంత్రి, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు సమీప బంధువు బాలినేని శ్రీనివాస్ రెడ్డి పార్టీని వీడాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలా కాలంగా పార్టీపై అసంతృప్తితో ఉన్న బాలినేని ఎన్నికల ముందే వైసీపీని వీడతారని ప్రచారం జరిగింది. కానీ, మాజీ సీఎం జగన్‌తో ఉన్న బంధుత్వం కారణంగా కొన్నాళ్లు వేచి చూడాలని అప్పట్లో నిర్ణయించుకున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీతోపాటు బాలినేని కూడా ఘోరంగా ఓడిపోవడంతో వైసీపీతో తెగతెంపులు చేసుకోవడమే మేలని తాజాగా నిర్ణయించుకున్నట్లు తెలిసింది. తన మనసులో మాటను చెప్పేందుకు పార్టీ అధ్యక్షుడిని కలిసినా, ఆయన ఎలాంటి భరోసా ఇవ్వకపోవడంతో ఇక తన దారి తాను చూసుకోవాలని బాలినేని డిసైడ్ అయినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.

**బాలినేని, వైవీ మధ్య తీవ్రమైన విభేదాలు..**

ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు నియోజకవర్గానికి చెందిన బాలినేని వైసీపీలో సీనియర్ నేత. తొలుత కాంగ్రెస్‌లో పనిచేసిన బాలినేని వైసీపీ ఆవిర్భావం నుంచి జగన్ వెంటే నడిచారు. జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి, బాలినేని బావా బామ్మర్దులు. ఐతే రాజకీయంగా బాలినేని, వైవీ మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయని చెబుతుంటారు. రాజకీయంగా ఇద్దరూ ఒకే జిల్లాలో ఆధిపత్యం కోరుకోవడం వల్ల ఇద్దరి మధ్య గ్యాప్ బాగా పెరిగిపోయింది. పార్టీ అధినేత జగన్ కూడా తన బాబాయ్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుండటం వల్ల బాలినేని ఎప్పటికప్పుడు మనస్థాపానికి గురయ్యే వారు. కొన్నిసార్లు బహిరంగంగా తన అసంతృప్తిని వెళ్లగక్కేవారు బాలినేని. కానీ, ఆయన అసంతృప్తి, ఆవేదన షరా మామూలే అన్నట్లు వైసీపీ లైట్‌గా తీసుకునేది చెబుతున్నారు. దీంతో పార్టీ అధిష్టానంపై రగిలిపోయిన బాలినేని చాలా కాలంగా వైసీపీకి బై బై చెప్పేయాలని ఆలోచనతోనే ఉన్నారు. ఐతే ఏ పార్టీలో చేరాలనే విషయమై కొంత తర్జనభర్జన కొనసాగడంతో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమైందని అంటున్నారు.

**బాలినేని హవాకు బ్రేకులు వేసిన వైవీ సుబ్బారెడ్డి..**

1999లో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన బాలినేని ఒక ఉప ఎన్నికతో సహా మొత్తం ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2004లో వైఎస్ మంత్రివర్గంలో మంత్రిగా బాధ్యతలు చేట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా జిల్లాలో అన్నీతానై చక్రం తిప్పిన బాలినేని.. వైసీపీ అధికారంలో ఉండగా అదే విధంగా హవా నడపాలని చూశారని అంటున్నారు. ఐతే ఆయన ఆధిపత్యానికి గండి కొట్టే విధంగా రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పావులు కదపడంతో బాలినేని హవాకు బ్రేకులు పడ్డాయి. ఇదే సమయంలో తన జిల్లాలో వేరొకరి ఆధిపత్యాన్ని ఓర్వలేకపోయిన బాలినేనిలో వ్యతిరేకత పెరుగుతూ వచ్చింది. వైసీపీ అధికారంలో ఉండగా చాలాసార్లు తన అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన బాలినేని.. అధిష్టానం బుజ్జగింపులతో వెంటనే మెత్తపడే వారు.

**త్వరలో వైసీపీకి గుడ్ బై..!**

ఇదే సమయంలో 2019లో బాలినేనికి మంత్రి పదవి ఇచ్చిన జగన్ రెండున్నరేళ్ల తర్వాత తప్పించారు. ఈ పరిణామం కూడా జీర్ణించుకోలేకపోయిన బాలినేని పార్టీతో అంటీముట్టనట్టే వ్యవహరించారు. గత ఎన్నికల్లో తప్పనిసరి పరిస్థితుల్లోనే వైసీపీ తరఫున పోటీ చేశారంటున్నారు. ఎన్నికల ముందు జనసేనాని పవన్‌తో ఒకటి రెండు సందర్భాల్లో చర్చలు జరిపినట్లు ప్రచారం జరిగింది. పవన్ కూడా బాలినేనిపై పాజిటివ్‌గా ఉండటంతో ఎన్నికల ముందు బాలినేని జనసేనలో చేరతారనే టాక్ ఎక్కువగా వినిపించింది. కానీ, ఇప్పటివరకు ఆయన వైసీపీలోనే కొనసాగుతూ వచ్చారు. ఇక పార్టీతో తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయానికి రావడం, దీనికి కుటుంబ సభ్యులు, అనుచరులు కూడా అంగీకరించడంతో కొద్దిరోజుల్లో రాజీనామా చేసే అవకాశం ఉందంటున్నారు.

**బీజేపీ లేదా జనసేనలో చేరే అవకాశాలే ఎక్కువ..!**

ఇక వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్న బాలినేని.. ఏ పార్టీలో చేరాలనే విషయమై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదంటున్నారు. వైసీపీకి ప్రత్యామ్నాయంగా మూడు పార్టీలు ఉన్నప్పటికీ బీజేపీ లేదా జనసేనలో చేరే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయంటున్నారు. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌తో ఉన్న సంబంధాల కారణంగా ఆయన జనసేనలో చేరడం దాదాపు ఖాయమైందని బాలినేని అనుచరులు చెబుతున్నారు. మొత్తానికి వైసీపీకి రాం రాం చెప్పేయాలని బాలినేని నిర్ణయించడంతో వైసీపీలో మరో బిగ్ వికెట్ ఔట్ అయినట్లేనని అంటున్నారు.

## వణుకుతున్న నగరాలకు ఊరట ఎప్పుడు?

ఇప్పుడు దేశంలో వర్షం హోరు తప్ప మరేదీ వినపడడం లేదు. ఉదయం, రాత్రీ అన్న తేడా లేకుండా వర్షం కురుస్తున్న చప్పుడు వినపడుతోంది. ఆకాశంలో దట్టంగా అలముకున్న మేఘాలను చూస్తే భయం వేస్తోంది. దేశమంతా చిరపుంజీగా మారిందా అన్న అనుమానం వేస్తోంది. దేశ రాజధాని ఢిల్లీతో సహా ఇవాళ అనేక నగరాలలో వర్షాల వల్ల నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. రోడ్లను దాటి, సందుగొందులను చుట్టి ఇళ్లలోకి వస్తోంది. భవనాల నేలమాళిగలలోకి కూడా నీరు ప్రవహిస్తోంది. చెట్లు నేల కూలి నిస్సహాయంగా చూస్తున్నాయి. యమునా పరివాహక ప్రాంతాల్లో ఉన్న దిక్కుమొక్కులేని జనం ఫుట్‌పాత్‌లపైకి వచ్చి టెంట్లలో తలదాచుకుంటున్నారు. గత నెల ఢిల్లీలోని రాజేంద్రనగర్‌లో ఒక ఐఏఎస్ కోచింగ్ సంస్థ అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లైబ్రరీలోకి నీరు ప్రవహించి ముగ్గురు విద్యార్థులుబీ ఒక పార్క్‌లో వాననీటిలో మునిగి ఒక ఏడేళ్ల బాలుడు మరణించారు. కేరళలోని వయనాడుతో ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిషా, గుజరాత్, హర్యానా, బిహార్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, గోవాలోని అనేక ప్రాంతాల్లో ఎందరో కుండపోత వర్షాలు, పెను వరదలకు గురై మరణించారు. అనేక చోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి. ఫలితంగా ఎన్నో కుటుంబాలవారు తమ ఆప్తులను కోల్పోవడం జరిగింది. విజయవాడలో గత రెండు దశాబ్దాల్లో ఏనాడూ లేనంతగా సంభవించిన వర్షాలు, వరదలు అల్లకల్లోలం సృష్టించాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే దేశంలో రాజస్థాన్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో మహిళలు తాగు నీటికోసం మైళ్ళకొద్దీ నడవాల్సిన పరిస్థితి ఇప్పటికీ ఉన్నది! దేశవ్యాప్తంగా 60 కోట్లమంది తీవ్ర నీటి ఎద్దడికి గురవుతున్నారని, స్వచ్ఛమైన నీరు లభించనందువల్ల ఏటా 2 లక్షలమంది మరణిస్తున్నారని, దేశంలో 70 శాతం నీరు కలుషితమైందని సౌత్ ఆసియా ఫోరమ్ వెల్లడించింది. యేల్ యూనివర్సిటీ 2022లో చేసిన అధ్యయనంలో కలుషితమైన తాగునీటిపై నిర్ణయించిన సూచికలో 200 దేశాల్లో భారత్ 141వ స్థానంలో ఉన్నది. '%ఝ్వతీ, ఝ్వతీ వజవతీఎ ఎష్ట్రవతీవ ఎబ్ అశీ ఖ ఎతీశీజ్ఖ్ శీ ఎతీఱఅఎ%' (ఎక్కడ చూసినా నీరే కాని చుక్క నీరు త్రాగలేము) అని ఒకప్పుడు సముద్రం గురించి మాట్లాడుకునేవారం. ఇప్పుడు ఆ సముద్రం మన వీధుల్లోకే వచ్చింది. జగత్తు అంతా జల ప్రళయం ఏర్పడితే దేవుడు ఒక పడవను పంపించి అందర్నీ కాపాడాడని బైబిల్‌లో ఒక కథనం ఉంది. ఇప్పుడు మనం రోజూ తిరిగే రోడ్లే నదులుగా మారినప్పుడు, నీటిలో ఇరుక్కుని కొట్టుకుపోతునప్పుడు ఎందరో మానవ దేవుళ్లు కాపాడాల్సి వస్తోంది.

మరో వారం రోజులు దేశమంతా ఇలాగే వర్షాలు కురుస్తాయని, ఒక చోట తగ్గినా మరో చోట వానలు ఆగవని ఢిల్లీలోని ఐఎండి అధికారులు చెబుతున్నారు. ప్రధానమంత్రి స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కనీసం 15 జిల్లాల్లో పరిస్థితి ఘోరంగా ఉన్నది జామ్‌నగర్ నగరంలో వర్షాలు కురిసిన తర్వాత వీధులన్నీ భారీ చెత్తతో నిండిపోయాయి. వాటిని తొలగించేందుకు అధికారులు రాత్రింబవళ్లు పనిచేయాల్సి వచ్చింది. కచ్ ప్రాంతంలో పరిస్థితి పునరుద్ధరించడం ప్రభుత్వానికి తలకు మించిన పని అయింది. ముఖ్యంగా వడోదరా నగరంలో ఆగస్టు 26 నుంచి 12 రోజుల పాటు వర్షాలు కురిశాయి, వరదలు ముంచెత్తాయి. అజ్వా రిజర్వాయర్ నుంచి విశ్వామిత్రి నదికి నీరు వదలడంతో అనేక లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లు మునిగిపోయాయి. అపార్ట్ మెంట్లలోకి కూడా నీరు ప్రవహిస్తోంది. వరద నీళ్లలో మొసళ్లు కూడా దర్శనమిస్తున్నాయి! వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఎన్ని ఆహారపొట్లాలు సరఫరా చేసినా సరిపోవడం లేదు. మృత్యుభయంతో వణికిపోతున్న ప్రజలు బీజేపీ నేతలు కనపడితే మండిపడుతున్నారు. విజయవాడలో చంద్రబాబునాయుడు, ఇతర నేతలు దైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంటే గుజరాత్‌లో నేతలు కనీసం ప్రజల వద్దకు వెళ్లేందుకు సాహసించలేకపోతున్నారు.

నిజానికి నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయిన తొలి రోజుల్లో ఎండిపోయిన సబర్మతీ నదీతలంపై పిల్లలు క్రికెట్ ఆడుతుంటే చూశారు. ఎక్కడికక్కడ ఆక్రమణలు జరగడం, పారిశ్రామిక కాలుష్య పదార్థాలు వదలడంతో అసలు ఆ నది అనేదే ఒకటున్నదన్న విషయం జనం మరిచిపోయారు. సర్దార్ సరోవర్ ఆనకట్ట ఎత్తు పెంచడం ద్వారా నీటి నిల్వను పెంచి కాలువల ద్వారా సబర్మతీ నదిలోకి నీరు మళ్లించారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలకు ప్రవహించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సబర్మతీ నది కోసమే ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒకవైపు పాదచారులు, సైక్లిస్టులు వెళ్లేందుకు రహదారులు ఏర్పరిచారు. మరో వైపు విద్యాసంస్థలు, విహార స్థలాలు, వాణిజ్య సముదాయాలను నిర్మించారు. మరి ఇవే నిర్మాణ కార్యక్రమాలను వడోదరాలో ఎందుకు ఆయన చేపట్టలేకపోయారు?

తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితులు, విశృంఖలమైన పట్టణ అభివృద్ధి, అస్తవ్యస్తమైన డ్రైనేజి వ్యవస్థ కారణంగానే ఈ వరదలు సంభవించాయని గాంధీనగర్ లోని ఐఐటీ పరిశోధకులు తేల్చారు. మరి స్మార్ట్ సిటీల గురించి ప్రచారం చేసిన మోదీ తాను ముఖ్యమంత్రిగా ఉన్న 13 ఏళ్లలో స్వంత రాష్ట్రంలో నగరాలను ప్రజావసరాలకు తగ్గట్లుగా ఎందుకు తీర్చిదిద్దలేకపోయారు? మోదీ ప్రధాని అయ్యాక గంగానది ప్రక్షాళనకోసం నమామి గంగే ప్రాజెక్టును ప్రారంభించారు. కాని హరిద్వార్‌తో సహా చాలా చోట్ల ఇంకా ఘాట్ల వద్ద చెత్తాచెదారం పేరుకుని ఉన్నది. కాన్పూర్‌లో గంగానదిలో దురాక్రమణలు జరగడం, ప్రక్షాళన సరిగా లేకపోవడంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

అసలు స్మార్ట్ సిటీ అంటే ఏమిటి? రహదారులు, భవనాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు, మెట్రో రైలు మార్గాలు నిర్మించడమా? హైదరాబాద్‌లో జరిగినట్లు రియల్ ఎస్టేట్, కాంట్రాక్టర్ల స్వార్థాలకు అప్పజెప్పడమా? నదులను, చెరువులను నాశనం చేయడమా? పర్యావరణాన్ని కాలరాయడమా? మన సహజవనరులు, మన మానవవనరులు, మన చారిత్రక వారసత్వ సంపదను దృష్టిలో ఉంచుకోకుండా పైకి కళ్లకు జిగేలుమనిపించే ఎన్ని అందమైన నగరాలను నిర్మించినా అవి ఆధునిక సమాధులుగా మారతాయే కాని జీవన సౌందర్యాన్ని ప్రతిబింబించలేవు. మరే దేశంలోనైనా కొల్లేరు వంటి సరస్సు ఉంటే గొప్ప పక్షుల అధ్యయన కేంద్రంగా, పర్యాటన స్థలంగా అభివృద్ధి చేసి ఉపాధి కల్పించేవారని ప్రముఖ పర్యావరణవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత తల్లావఝుల పతంజలి శాస్త్రి రాశారు. ఆ కొల్లేరు దురాక్రమణల దుష్ఫలితాలు కూడా ఈ వరదల సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు.

మోదీ ప్రధాని అయ్యాక కొత్త విద్యుత్ చట్టాలను ప్రవేశపెట్టారు. అయితే అన్ని రాష్ట్రాల్లో నదులు, చెరువుల భూములను దురాక్రమించే వారి ఆటకట్టించేందుకు కేంద్ర స్థాయిలో ఒక చట్టాన్ని ఎందుకు తీసుకురాలేకపోయారు? అటువంటి చట్టాన్ని ఒకదాన్ని ప్రవేశపెట్టి ఉన్నట్టయితే ఇవాళ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా అన్న సంస్థను రంగంలోకి దించాల్సిన అవసరం ఉండేది కాదు. నాడు ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు కాంగ్రెస్ విధానాలు నిర్దేశించిన ప్రకారమే భూసంస్కరణలను అమలు చేశారు. దీని ఫలితంగా పీవీకి పదవీ ముప్పు ఏర్పడింది.

# సేంద్రియ ఎరువులను వాడండి

## అధిక దిక్కుబడులు సాధించండి వినూత్న అగ్రో టెక్ రైతు సదస్సులు



**ఆళ్లగడ్డ ప్రజారిపబ్లిక్ న్యూస్ :** సేంద్రియ ఎరువు నేలను సారవంతం చేసి జీవం ఉన్నదిగా చేసే పోషకం అని వినూత్నఆగ్రోటెక్ ఎల్ .ఎల్ .పి మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్ లు అన్నారు. గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని చాగలమర్రి మండలం ఓ జి తండాలో రైతులకు సేంద్రుల సేంద్రియ ఎరువుల ఆవశ్యకత తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతన్నలు చేపట్టవలసిన అంశాలపై ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన రైతు సదస్సులను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు నేలను సారవంతం చేసి అధిక దిగుబడులు సాధించేందుకు దోహత పడతాయన్నారు. సేంద్రియ జీవన ఎరువులైన "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్,జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ (కే ఎం ఎస్–22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర



పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తుందన్నారు కావున రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగం పెంచాలన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. పంట పొలాల్లో సూక్ష్మ ధాతు లోపాలను అదిగమించి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు. రైతు సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఆళ్లగడ్డ లోపర్యటించిన జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

## అతి సారవ్యాధి పై ప్రత్యేక దృష్టి పెట్టండి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ




**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** అతిశారవాదిపై అప్రమత్తంగా ఉండాలని అందుకు తగిన విధంగా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మేరుగైన వైద్య సేవలు అందించాలని నంద్యాల జిల్లా వైద్యాధికారి వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని పలు వార్డులలో ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్ల కంటే ఎక్కువగా విరోచనాలు అయినట్లయితే వెంటనే ఆశ వర్కర్ ను గానీ ఏఎన్ఎం ను గానీ సంప్రదించవలెను లేదా ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని ప్రజలకు సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగ లన్నారు . ఆహార పదార్థాలు కూడా వేడి వేడి తీసుకోవలెను పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వలయును ప్రజలకు



తాగునీటిని క్లోరినేషన్ వాటర్ ని అందించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ జగదీష్ చంద్రారెడ్డి డాక్టర్ నరసింహ అర్బన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ రమేష్. హెల్త్ అర్బన్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు

# సీతారాం ఏచూరి (జ. 1952, ఆగస్టు 12) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి.



ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు. భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో (మార్క్సిస్ట్) పార్లమెంటరీ వర్గపు నాయకుడు. విశాఖపట్నంలో జరిగిన సీపీఎం మహాసభల్లో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.

అతని విద్యాభ్యాసమంతా ఢిల్లీ లోనే సాగింది. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించాడు. సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యారు. ఫలితంగా జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరాడు.

1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరారు. అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ విద్యార్థి నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతోపాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారు. సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడ్డుకోవడాన్ని ఏచూరి సమర్థిస్తారు. ప్రజాస్వామ్యబద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొంటారు. 2015 మార్చి 3న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది.

అమెరికా విదేశాంగ విధానాన్ని ఏచూరి తీవ్రంగా వ్యతిరేకిస్తారు. భారత గణతంత్ర వేడుకలకు బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావటాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. ఒబామా రాకను వ్యతిరేకిస్తూ, దేశవ్యాప్తంగా వామపక్షాలన్నీ నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికాయే కారణమని ఏచూరి నిందిస్తారు. పశ్చిమాసియాలో అమెరికా సైనిక జోక్యం తీవ్రమైన అశాంతికి దారితీసిందని ఆరోపిస్తారు. అమెరికా సైనిక జోక్యం వల్ల ఛాందసవాదం పురుడుపోసుకుంటోందని, ఇటీవల ఇస్లామిక్ స్టేట్ సృష్టిస్తున్న మారణకాండయే నిదర్శనమంటారు. యావత్ ప్రపంచంపై అమెరికా పెత్తనపు ధోరణికి పాల్పడుతోందని ఏచూరి ఆరోపిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంధన వనరులను దక్కించుకోవటానికే, పెత్తనం కోసం అగ్రులు చాస్తోందని విమర్శిస్తారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇంధన రవాణా, వ్యాపారాన్ని నియంత్రించాలన్నదే అమెరికా లక్ష్యమంటారు. ఇదే కారణంలోనే పాలస్తీనా ప్రజలకు వారి మాతృభూమిపై చట్టబద్ధమైన హక్కు దక్కకుండా సైన్యం జోక్యం చేసుకుంటోదన్నది ఏచూరి ఆరోపణ.

సీతారాం ఏచూరీ, 1952లో మద్రాసులో స్థిరపడిన తెలుగు కుటుంబంలో జన్మించాడు. ఈయన తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజి, తల్లి ఏచూరి కల్పకం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మోహన్ కందా మేనల్లుడు. ఈయన తల్లి కల్పకం, మోహన్ కందా సోదరి, ప్రముఖ సంఘసంస్కర్త దుర్గాబాయి దేశ్‌ముఖ్ శిష్యురాలు. సీతారాం విద్యాభ్యాసమంతా ఢిల్లీలోనే సాగింది. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించారు. సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యారు. ఫలితంగా జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరినా, డాక్టరేటు పూర్తి చేయలేకపోయారు. సీతారాం మొదటి భార్య వీణా మజుందార్ గారి కూతురు. సీతారాం ఏచూరి, సీమా చిస్తీని రెండో వివాహం చేసుకున్నారు. గతంలో ఆమె బీబీసీ హిందీకి ఢిల్లీ ఎడిటర్‌గా పనిచేశారు.ప్రస్తుతం సీమా చిస్తీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో రెసిడెంట్ ఎడిటర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం, కుమార్తె ఎడిన్‌బరోలో ప్రొఫెసర్, ఓ కుమారుడు జర్నలిస్ట్, మరో కుమారుడు ఇంకా చదువుతున్నారు. సీతారాం ఏచూరి ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హిందూస్థాన్ టైమ్స్‌లో కాలమ్స్ రాస్తుంటారు.

# పదోన్నతి పై పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా సంతోష్ బదిలీ




**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ పదోన్నతి పై పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా సంతోష్ బదిలీ వెళ్తుండగా గురువారం జిల్లా పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను డిఎస్పి సంతోష్ అన్నారు. నంద్యాల జిల్లా నందు సుమారు 2 సంవత్సరాల పాటు జిల్లా పోలీస్ శాఖకు సేవలందించారు. ఈ సమావేశం నందు బదిలీపై వెళ్తున్న స్పెషల్ బ్రాంచ్ డిఎస్పిని పోలీసు అధికారులు పూలమాలలు, పుష్పగుచ్చాలు, షాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎస్పి యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పి రవి కుమార్, ఆత్మకూర్ డిఎస్పి రామంజీ నాయక్, డోన్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలులు ఎరిషా వలి, మోహన్ రెడ్డి గారు, ఇస్మాయిల్, మల్లికార్జున గుప్తా, సూర్య మౌళి, వెంకటేశ్వర రావు, ప్రియతమ్ రెడ్డి, వంశీధర్, చంద్ర బాబు నాయుడు, విజయ భాస్కర్, రమేష్ కుమార్, ఆర్ఐలు మంజునాథ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి గారి మరణం మార్క్సిస్టు పార్టీకి తీరని లోటు:- సిపిఎం

**నంద్యాల సెప్టెంబర్ 12 ( రిపబ్లిక్ న్యూస్):**

ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ఇటీవల నిమోనియాతో హాస్పిటల్లో చేరి ఈరోజు మరణించడం మార్క్సిస్ట్ పార్టీకి, లౌకిక ప్రజాస్వామ్యానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యాలయం నందు జెండాను అవనతం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం సీనియర్ నాయకులు తోట మద్దులు, శ్రీనివాసమూర్తి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ నాయకులు వీరసేన, జె వి వి జిల్లా నాయకులు రామరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్ లు పాల్గొని సంతాపం తెలియజేశారు




# అర్ధరాత్రి నంద్యాల పట్టణంలో పర్యటించిన జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలో వినాయక నిమజ్జన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పరిశీలించారు. పట్టణంలో నిర్వహిస్తున్న శోభయాత్ర ఊరేగింపు( వినాయక ఊరేగింపు )కార్యక్రమాలు నిమజ్జన ప్రాంతాలను జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు , సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. నంద్యాల పట్టణంలో నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. ఆత్మకూర్ డిఎస్పి రామంజీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏరిషా వలి, నంద్యాల ట్రాఫిక్ సిఐ, నంద్యాల తాలూకా సీఐ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు ఎస్ వి గ్రూప్ యాజమాన్యం విరాళం.



**వెలుగోడు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్** ఆత్మకూరు పట్టణ ఎస్ వి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ యాజమాన్యం వరద బాధితులకు రూ అరవై వేలు విరాళం సేకరించి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గురువారం చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేని పూలమాలలు శాలువాలతో కరస్పాండెంట్ గోపిశెట్టి వసుంధర తమ ఉపాధ్యాయులతో కలిసి సన్మానించారు. వారు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం తమవంతుగా సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ సాయి ప్రణీత్ తో పాటు అకాడమిక్ అడ్వైజర్ శేఖర్ రెడ్డి హెడ్మాస్టర్లు చాంద్ బాషా, శ్రీనివాసులు, అతావుల్లా అధ్యాపకులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి కరుణామయ విద్యాసంస్థల తరపున 30000 రూపాయల విరాళం

## న్యాయ మరియు మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ కి చెక్ అందజేతలి




**నంద్యాల సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):** కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన వరద విపత్తుల కారణంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధికి 30 వేల రూపాయలు విరాళంగా న్యాయశాఖ మరియు మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ కి అందించడం జరిగిందని పాఠశాల చైర్మన్ దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు ఏర్పడి తీవ్రంగా నష్టపోయిన వారికి తమ వంతు సహాయంగా ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని, రాష్ట్రంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా కరుణామయ విద్యాసంస్థల తరపున ఆపన్న హస్తం అందజేస్తామని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతో పాటు కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం అందించాలనే గుణం కరుణామయ విద్యాసంస్థలలో పిల్లలకు నేర్పించడం జరుగుతుందని, ఒక్క పిలుపుతో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థులకు సేవాగుణం అలవాటు చేస్తున్న కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరిని అభినందిస్తున్నానని, అందరూ ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం అందించే గుణం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ దండే దస్తగిరి మంచి సేవా భావం కలిగిన వ్యక్తి అని, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఇప్పుడు మరోసారి ఆయన వరద ప్రభావిత ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు చేయూత అందివ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్.ఎం.డి ఫయాజ్ పాల్గొన్నారు.

# రాయల సీమ అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత సదస్సు



**నంద్యాల సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ అభివృద్ధి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత, పౌర సమాజం అవగాహన, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో సెప్టెంబరు, 2 గురువారం నంద్యాల లో నిర్వహించడం జరిగింది. లాయర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాయలసీమలోని ఎనిమిది జిల్లాల నుండి ప్రజా సంఘాల నాయకులు, రైతు ప్రతినిధులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొజ్జా దశరథ రామిరెడ్డి రాయలసీమ అభివృద్ధి, పాలకుల బాధ్యత, పౌర సమాజం అవగాహన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాసంఘాల ప్రతినిధులకు, నంద్యాల పుర ప్రముఖులకు, రైతులకు అవగాహన కలగజేశారు.

ఇందులో ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ లో వరద మొదలై 60 రోజులు అయినప్పటికీ శ్రీశైలం నిండుకుండ లాగా 50 రోజుల నుండి ఉన్నప్పటికీ రాయలసీమలో రిజర్వాయర్ లన్నీ వెలవెలబోతున్నాయి. శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండలా ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు నుండి రోజూ నాలుగు టి ఎం సీ లు పొందే అవకాశం ఉంది. దీని ద్వారా ఈ 50 రోజుల కాలంలో 200 టి ఎం సీ ల నీటిని పొంది ఉండాలి. అదేవిధంగా మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు రోజులకు ఒక టీఎంసీ లాగా ఈ 50 రోజుల్లో సుమారు 12 టీఎంసీలు నీటిని పొంది ఉండాలి. మొత్తంగా ఈ రెండు మార్గాల ద్వారా సుమారు 210 %ఎ౩% ల నీటిని పొంది ఉండాలి. కానీ రాయలసీమ రిజర్వాయర్ల నిర్వహణ లోపంతో, ప్రధాన కాలువల లోపంతో కేవలం 80 %ఎ౩% లు మాత్రమే నిలువ చేసుకోగలిగింది. సుదీర్ఘకాలం వరద ఉన్నప్పుడు కూడా, నీటిని తీసుకునే మార్గాలు ఉన్నప్పటికీ ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల రాయలసీమ సాగునీటి రంగం అనుభవిస్తున్న దుస్థితిని దశరథరామిరెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్లో 42 శాతం భూభాగం ఉన్నా గత పది సంవత్సరాలుగా రాష్ట్ర బడ్జెట్లో రాయలసీమకు కేవలం 15 శాతం నిధులు కేటాయించడం వల్లనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు శిథిలావస్థకు చేరాయి అన్న విషయాన్ని బొజ్జా వివరించారు.

కృష్ణా డెల్టాకు కేటాయించిన 101%ఎ౩% ల నీటిని నాగార్జునసాగర్ - ప్రకాశం బ్యారేజీ మధ్య తెలంగాణ నుండి ప్రవహించే మూసి, పాలేరు, మున్నేరు మొదలైన నదులు నుండి పొందే హక్కును బచావత్ కలగజేసిందని వివరించారు. కానీ ఈ హక్కును నీటిలో కేవలం 20 టి.యం.సి ల నీటిని పొందే అవకాశం ఉందనీ, మిగిలిన నీటిని నాగార్జునసాగర్ ద్వారా శ్రీశైలం నుండి పొందే లాగా జూన్ 18, 19, 2015లో జరిగిన కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం జరిగేలాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరించింది. ఇంకొక మాటలో చెప్పాలంటే కృష్ణా డెల్టాకు కేటాయించిన నీటిని సముద్రంలోకి పారబోస్తూ ఇటు రాయలసీమ అటు నాగార్జునసాగర్ వాడుకోవాల్సిన నీటిని పొందేలాగా పై సమావేశంలో తీర్మానాలు చేశారు. కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ దిగువన లభించే కృష్ణా జలాలను వినియోగించుకోకపోతే పోలవరం నిర్మాణం జరిగినా ఇటు రాయలసీమ నీటి హక్కులకు, నాగార్జునసాగర్ నీటి హక్కులకు లేదా అటు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరి ఉత్తరాంధ్ర హక్కులకు భంగం కలిగే పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలపై సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని బొజ్జ దశరథరామిరెడ్డి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నీటి అవసరాలకు శ్రీశైలం రిజర్వాయర్ అత్యంత కీలకమని ఆ రిజర్వాయర్ యొక్క జీవితకాలం పెంచుకోవడం ఈ ప్రాజెక్టు మీద రెండు రాష్ట్రాల్లో ఆధారపడిన 50 లక్షల ఎకరాల సాగునీటికి అత్యవసరమని వివరించారు. ప్రాజెక్టు జీవిత కాలాన్ని పెంచడానికి ఉన్న ఏకైక మార్గం సిద్దేశ్వరం అలుగు నిర్మాణం అని వివరించారు. అదే విధంగా కృష్ణా నదిలో వరదలు రాకుండా రాయలసీమలో కరువు రాకుండా నివారించడానికి కృష్ణా నది ఎగువన గుండ్రేవుల రిజర్వాయర్, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, వేదవతి ఎత్తుపోతల పథకం, మాలిగ్నూర్ నుండి తుంగభద్ర వరద కాలువ చేపట్టాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలన్నీ నెరవేర్చడానికి రాయలసీమ భూభాగానికి సమానంగా రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 42 శాతం నిధులు రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానాభివృద్ధి చెందడానికి ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన నిధులు, స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా ప్రత్యేక నిధులు, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన ప్రత్యేక ప్యాకేజీ నిధులను సాధించాలని కోరారు. రాయలసీమలో నెలకొల్పిన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్ కార్యాలయము, మానవ హక్కుల కార్యాలయము, లోకాయుక్త కార్యాలయము , ఉర్దూ యూనివర్సిటీ, లా యూనివర్సిటీ ఇక్కడే కొనసాగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ముందు హామీలు ఇచ్చినట్టుగా హైకోర్టు, సీడ్ హబ్, హార్టికల్చర్ కేంద్రాన్ని రాయలసీమ ఏర్పాటు చేయాలని కోరారు. సిడ్ హబ్, హార్టికల్చర్ కేంద్రాల లక్ష్యం నెరవేరాలంటే ఏపీ విత్తానాభివృద్ధి సంస్థ, విత్తన ధ్రువీకరణ కేంద్రము, హార్టికల్చర్ కమిషనరేట్, మార్కెటింగ్, వివిధ మౌలిక వసతులను రాయలసీమలో ఏర్పాటు చేయాలని కోరారు.

రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలలో రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని



సమావేశంలో వక్తలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో అత్యంత కీలకంగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణకై కృష్ణా నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

నీళ్ళున్నా రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఎందుకు చేరడం లేదు...
ప్రకృతి కనికరించినా రాయలసీమ ప్రాజెక్టుల దుస్థితి,
కుందూ నదిలో వరదలకు కారణం ప్రకృతా..?
హక్కున్న కృష్ణా జలాలనే కృష్ణా డెల్టా వినియోగిస్తున్నదా..?పోలవరం ప్రాజెక్టుతో ఏయే ప్రాంతాలకు ప్రయోజనం? పోలవరం ద్వారా ఆదా అయిన 80 %ఎ౩% లు రాయలసీమ పొందగలదా..?

**శ్రీశైలం ప్రాజెక్టు బహుళార్థక ప్రాజెక్టే..**

కృష్ణా నదిలో వరదల నివారణకు రాయలసీమలో రిజర్వాయర్లు, రాయలసీమలో ఏర్పాటు చేసిన కార్యాలయాల కొనసాగింపు, రాయలసీమ సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులు తదితర అంశాలపై బొజ్జా దశరథరామిరెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందిరినీ ఆకట్టుకుంది

ఈ సమావేశానికి రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాలనుండి ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టండి

## -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 12 . (రిపబ్లిక్ న్యూస్):**:ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టి పరిశు భ్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిపిఓ మంజుల వాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రత ప్రాముఖ్యతపై ర్యాలీలు, మానవహారాలు, వర్క్ షాపులు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రారంభించి అన్ని ప్రదేశాలలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయతీ, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నీటి వనరుల ప్రాధాన్యాన్ని తెలియజేయడం, ప్రభుత్వ భవనాలు, సంస్మరణీయ స్థలాల సమీపాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వ్యర్థాలు లేని భారతదేశాన్ని సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ అమలుపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాల సామాగ్రి కొనుగోలు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయడం, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు.

# వరద బాధితులకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విరాళం.



**ఆత్మకూరు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్** ఆత్మకూరు డివిజన్ పాఠశాలల అసోసియేషన్ తరపున రూ లక్ష రూపాయల విరాళం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గురువారం చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేని పూలమాలలు శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఎం ఇ ఎఫ్ ఇమ్మానియేల్ కరస్పాండెంట్ గోపిశెట్టి వసుంధర తమ ఉపాధ్యాయులతో కలిసి సన్మానించారు. వారు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం తమవంతుగా సహాయం అందించామన్నారు.ఈ కార్యక్రమ లో ప్రెసిడెంట్ మల్లయ్య కార్యదర్శి ఫయాజ్ కోశాధికారి ప్రణయ్ కరస్పాండెంట్లు డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, చలపతి ,దాస్, కాలిక్ ,దర్గయ్య, సంతోష్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల మండల పరిధిలోని చాపి రేవుల గ్రామానికి చెందిన బలరాముడు (55) పొలానికి వెళ్లి వ్యవసాయ మోటార్ ఆన్ చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి గురువారం అక్కడికి అక్కడే మృతి చెందాడు. స్థానికులు చూసి నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. మృతుడికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. భార్య తిరుపాలమ్మ ఫిర్యాదు కొరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవ వాహన సేవలలో ఆకట్టుకునేలా కళాబృందాల ప్రదర్శన

## - 15 రాష్ట్రాల్లో నుండి కళాబృందాలు



**తిరుమల సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో స్వామివారి వాహన సేవలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నుండి కళాబృందాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు వాహన సేవలు వీక్షిస్తున్నప్పుడు వారికి రెండు ప్రధాన అంశాలు కనిపిస్తుంటాయి. శ్రీవారు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఒక్కో అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తూ కనిపిస్తారు. రెండవది ఆ స్వామి వాహనం ముందు ఉన్నటువంటి భక్త బృందము, కళా బృందాల ప్రదర్శనలు కన్నులవిందుగా ఉంటాయి. ప్రాచీన కాలం నుంచి స్వామివారి వాహన సేవల ముందు సంకీర్తనలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ వస్తున్నారు. దేవదేవుని వైభవాన్ని మరింతగా చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో బ్రహ్మోత్సవాలలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ద్వారా అత్యద్భుతమైన కళా ప్రదర్శనలను ఏర్పాటు చేసింది.

ఈ కళాబృందాలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, పంజాబ్, రాజస్థాన్, ఝార?ండ్, ఒడిస్సా, గుజరాత్, అస్సాం, మణిపూర్, త్రిపుర అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుండి అనేకమంది కళాకారులు అత్యద్భుతమైన ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**నంద్యాల, సెప్టెంబర్ 12, రిపబ్లిక్ న్యూస్. ::** ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్ల నిర్మాణాల ప్రగతి అధ్వానరీతిలో ఉందని పనితీరు మెరుగుపరచుకొని ఈ వారంలో పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ ఏఈ, డిఇ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ పీడీ, ఈఈ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రతిరోజు కనీసం రెండు పూర్తిస్థాయికి పది ఇల్లు స్టేజ్ కన్వర్షన్ స్థాయికి తీసుకురావాలని గత సమావేశంలో ఆదేశించినప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు శ్రద్ధ చూపకపోవడం బాధాకరం అన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద 2,600 గృహాల లక్ష్యానికి గాను కేవలం 243 మాత్రమే పూర్తిచేసి తొమ్మిది శాతం సాధించారని కలెక్టర్ అన్నారు. నందికొట్కూరు, పాములపాడు, ఆత్మకూరు, ప్యాపిలి, బేతంచెర్ల, మిడుతూరు, జూపాడు బంగ్లా తదితర మండలాలు జీరో శాతం కూడా సాధించలేదన్నారు. జిల్లా యావరేజ్ లో దాదాపు 15 మండలాలు 10 శాతం పురోగతిని కూడ చూపలేదన్నారు. గృహ నిర్మాణాల పురోగతిపై ప్రతి గురువారం తాను సమీక్షిస్తానని గృహ నిర్మాణాల వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యం ఎక్కువ ఉన్న మండలాలు కూడా ఎందుకు చేయలేకపోతున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. వచ్చే వారానికి ఏదైతే పూర్తి చేస్తామని చెబుతున్నారో దానిపైననే సమీక్ష నిర్వహిస్తానన్నారు. వచ్చే వారానికి 500 గృహాలు పూర్తి కావాలని ఆమె ఆదేశించారు.

# మద్యం సేవించి అమర్యాదగా ప్రవర్తించిన వ్యక్తులకు ఐదు రోజులు జైలు శిక్ష, రూ.1000 జరిమానా

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గురువారం మద్యం సేవించి అమర్యాదగా ప్రవర్తించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఇద్దరికీ 5 రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 1000 జరిమానా విధించడమైనది. ఎవరైనా మద్యము సేవించి వాహనాలు నడిపిన లేదా మహిళలతో అసభ్యముగా, అధికారులతో అమర్యాదగా ప్రవర్తించిన కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన.

## 175 మందికి కంటి పరీక్షలు.



**వెలుగోడు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్.** వెలుగోడు పట్టణంలో ఉన్న రోఖియాబీ దర్గా ఆవరణలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఉస్మానియా ముస్లిం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతిరాం ఐ హాస్పిటల్ (కర్నూలు) సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని అంజుమన్ కమిటీ పెద్దలు మొమిన్ రసూల్, ముల్లా షబ్బీర్ అహ్మద్, హిదాయత్ అలీ ఖాన్, టైలర్ సయ్యద్, గ్రామ ప్రజలు తో కలిసి ప్రారంభించారు.ఈ శిబిరానికి 175 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో 30మందికి శుక్లంల ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని వైద్యులు నిర్ణయించారు. ఎంపిక చేసిన 30 మంది రోగులను శాంతిరాం ఐ హాస్పిటల్ (కర్నూలు)కి ప్రత్యేక వాహనం లో తరలించి ఉచితంగా శస్త్ర చికిత్స చేయిస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న శాంతిరాం ఐ హాస్పిటల్ (కర్నూలు) బృందాన్ని స్థానికులు అభినందించారు.కార్యక్రమంలోశాంతిరాం ఐ హాస్పిటల్ (కర్నూలు) సిబ్బంది డాక్టర్ శేఖర్, కో నాగార్జున, అంజుమన్ కమిటీ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నుండి పిల్లలు ,పెద్దలకు రక్షణ కల్పించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు



**నందికొట్కూరు, సెప్టెంబర్12, (రిపబ్లిక్ న్యూస్) :** వీధి కుక్కల నుండి పిల్లలు ,పెద్దలకు రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

గురువారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు సిపిఎం నాయకులు టి గోపాలకృష్ణ, కాలనీవాసులు అబ్దుల్ రషీద్, షేక్ ఫరీద్, దూదేకుల బాబు, రమేష్ ,రవి, రమణ తదితరులతో కలిసి మున్సిపల్ కమిషనర్ బేబీ మేడం గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ లో శాంతి టాకీస్, ట్యాంక్ ఏరియా, ఎస్ ఎస్ ఆర్ నగర్, హాజీ నగర్ ,శాబాపేట ,సంగాయపేట అల్లూరు రోడ్డు ఏబీఎన్ పాలెం తదితర కాలనీలో వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా చేరి రాత్రి 9 దాటిన తర్వాత ప్రజలు రోడ్లమీద వెళ్లడానికి భయాందోళనకు గురవుతున్నారని,సైకిళ్లపైన ,మోటార్ సైకిల్ పై వెళ్ళిన ప్రజలను వీధి కుక్కలు వెంటపడుతున్నాయని వాటి మూలంగా అనేకమంది కింద పడిపోతున్నారని వాటి వల్ల తీవ్ర గాయాల పాలవుతున్నారని, చిన్నపిల్లలు స్కూల్ కి వెళ్లేందుకు, టూషన్ కు వెళ్లేందుకు బయో ఆందోళన కు గురవుతున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని వారు కోరారు, లేదంటే మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.


## వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు విరాళం.

### ఎమ్మెల్యే బుడ్డాకు చెక్కు అందజేసిన ఆర్ఆర్ గ్రూప్ రాఘవరెడ్డి.



**వెలుగోడు సెప్టెంబర్ 12 రిపబ్లిక్ న్యూస్** వరద బాధితుల సహాయార్థం ఆర్ ఆర్ గ్రూప్స్ యజమాని రాఘవరెడ్డి గురువారం నాడు ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి లక్ష రూపాయల చెక్కును అందజేశారు .ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేపట్టిన యజ్ఞంలో తన వంతు సహాయంగా వరద బాధితుల కోసం సహాయం చేయడం జరిగిందన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ రాజ్యాంగ విరుద్ధం: ఎస్.డి.పి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా బేగ్.



**వెలుగోడు సెప్టెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్.** వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని,తక్షణమే సవరణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఎస్.డి.పి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా బేగ్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణల బిల్లును వ్యతిరేకిస్తూ ఆయన మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్థలాల నుండి వచ్చిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి ఉపయోగించటానికి ఉద్దేశించిన వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేస్తూ, వక్ఫ్ ఆస్తులపై కలెక్టర్లకు విచక్షణాధికారులు ఇస్తూ సవరణ చేయడం సరికాదన్నారు. ఎలాంటి అధ్యయనమూ లేకుండానే ఈ చట్ట సవరణకు పూనుకుందని వివరించారు. గతంలో వక్ఫ్‌కు ఎవరైనా దానం చేయొచ్చని,ఇప్పుడు ముస్లిములు మాత్రమే చేయాలని చెప్పడం తగదన్నారు.వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను కూడా చేర్చటానికి వీలుగా సవరణ చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లిముల హక్కులనూ హరిస్తోందని, చివరికి ముస్లిముల ఆస్తి వక్ఫ్‌ను, వక్ఫ్‌లో ట్రిబ్యునల్‌కు ఉన్న అధికారాలను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. ట్రిబ్యునల్ అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నారని, వక్ఫ్ యాక్ట్‌ను నిర్వీర్యం చేయటానికి ఈ సవరణ చేస్తోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా వక్ఫ్‌కు ఉన్న 9.4 లక్షల ఎకరాల భూములను కార్పొరేట్లకు అప్పగించాలని చూస్తోందని, దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణపై రాష్ట్రాల అభిప్రాయం తీసుకోలేదని, ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధని వివరించారు.

## చిల్లచెట్లతో నిండిన చెరువులు

**బేస్తవారపేట, సెప్టెంబరు12 :** మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల పరిస్థితి దయనీయంగా మారింది. ఏళ్లతరబడి ఏర్పడిన గండ్లను పూడ్చలేదు. పంట కాలువలు, తూములు అధ్వానంగా ఉన్నాయి. పనుల్లో నాణ్యత లోపించడం, మంజూరైన నిధులను సక్రమంగా చెరువులకు ఉపయోగంచకపోవడంతో ఆయకట్టుదారులు ఆందోళన చెందుతున్నారు.



మండలంలోని పూసలపాడు గ్రామంలోని చెరువుల అభివృద్ధి కోసం రెండు దశాబ్దాల క్రితం కోట్ల రూపాయాలు వెచ్చించారు. అయితే నేటికీ ఆచెరువుల ఉపయోగంలోకి రాలేదు. చెరువుల కట్ట బలహీనంగా ఉండడంతో చెరువుకు నీరు వచ్చిన ప్రతిసారి చెరువుకు గండ్లు పడి ఒకరోజులోనే నీరు వాగుపాలవుతోంది. దీంతో 800 ఎకరాల ఆయకట్టు నిరుపయోగంగా మారింది. అయితే ఈ చెరువుకు గతంలో రూ. 2కోట్లు ప్రతిపాదనలు పంపారు. అలాగే కోనపల్లె చెరువులో చుక్కనీరు నిల్వ ఉండడం లేదు. పలుమార్లు మరమ్మతులు చేసినా ఫలితం కనిపించడంలేదు.

## ఈ నెల 14 న కోవూరు యువతకు జాబ్ మేళా

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- జాబ్ మేళాలో 32 కంపెనీలు పాల్గొంటాయి.
- 10 నుంచి ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ దాకా అర్హులే..
- రిక్రూట్ అయ్యే యువకులకు 1.65 లక్షల నుంచి 5.7 లక్షల వార్షిక వేతనం.
- జాబ్ మేళాలో టెక్ మహేంద్ర, అమర్ రాజ, ఎంఆర్ఎఫ్ టైర్స్, రిలియన్స్, అపోలో ప్రతినిధులు.
- కోవూరు నియోజకవర్గ యువకులకు తొలి ప్రాధాన్యత.

**నెల్లూరు సెప్టెంబర్ 12 (రిపబ్లిక్ న్యూస్):** యువతకు ఉపాధి కల్పిస్తామన్న ఎన్నికల హామీల అమలులో భాగంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 14 న (శనివారం) కనుపర్తిపాడు లోని విపిఆర్ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న జాబ్ మేళా కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. టెక్ మహేంద్ర, అమర్ రాజ, ఎంఆర్ఎఫ్ టైర్స్, రిలియన్స్, అపోలో, హెటెరో డ్రగ్స్, పేటీఎం లాంటి 32 పారిశ్రామిక, ఫార్మా, సాఫ్ట్ వేర్ సంస్థల ప్రతినిధులు ఈ జాబ్ మేళా ద్వారా రిక్రూట్మెంట్ చేస్తారని తెలిపారు.

10వ తరగతి మొదలు ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ చదివిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపిక అయ్యే అభ్యర్థుల విద్యార్హతను బట్టి సంవత్సరానికి 1.65 లక్షల నుంచి 5.7 లక్షల వార్షిక వేతనం లభించే అవకాశముందన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా రిక్రూట్ అయ్యే యువకులు నెల్లూరు, తిరుపతి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు విధి నిర్వహణ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే యువకులు రెజ్యూమ్, విద్యార్హతకు సంబంధించిన సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు జిరాక్స్, పాన్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. కోవూరు నియోజకవర్గ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగం రాని యువత కోసం



మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి మళ్లీ జాబ్ మేళాలు నిర్వహిస్తామని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువతకు ఉద్యోగ కల్పనే తమ లక్ష్యం అన్నారు. అలాగే భవిష్యత్తులో కోవూరును పరిశ్రమల హబ్ గా మారుస్తామని స్పష్టం చేశారు. కిసాన్ సెజ్ లో కంపెనీల ఏర్పాటుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. ఇటీవల ప్రారంభించిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ బస్సుకు అనూహ్య స్పందన లభిస్తుందని అన్ని మండలాల్లో ప్రజలకు క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టీడీపీ నాయకులు చెంచు కిషోర్ యాదవ్, బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, బత్తుల హరికృష్ణ, జెట్టి రాజశేఖర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఏ సేర్ప్ సమావేశం

నంద్యాల జిల్లా డి ఆర్ డి ఏ - సెర్ప్ సమావేశపు భవనమునందు జిల్లా సమాఖ్య సమావేశం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అయినటువంటి మార్తమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వైబి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి 100 రోజుల ప్రణాళికలో భాగంగా డి ఆర్ డి ఏ -సెర్ప్ నిర్వహిస్తున్న అన్ని శాఖలలో కూడా నిర్దేశించిన లక్ష్యాల కు అనుగుణంగా ప్రగతిని సాధించాలని, అదేవిధంగా ఒక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాల కు సాధించాల్సిన ప్రగతిని గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ముఖ్యంగా బ్యాంకు లింకేజీ, ఉన్నతి, స్త్రీ నిధి, లక్ పతి దీదీలను గుర్తించి వారిని ప్రోత్సహించటం, పీఎంఎఫ్ ఎం ఈ, పీఎంఈజీపి తదితర కేంద్ర ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ కార్యక్రమాలను మన స్వయం సహాయక సంఘ సభ్యులకు అందించే విధంగా ప్రణాళికలు వేసుకొని సభ్యులకు సుస్థిరమైన జీవనోపాధిని ఏర్పాటు చేసుకునే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో అవగాహన కల్పించడం

జరిగింది.

అదేవిధంగా, గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశించిన విధంగా ఈనెల 17వ తారీకు నుండి అక్టోబర్ ఒకటో తారీకు వరకు జరిగే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి మరియు మండల స్థాయిలో జరిగే కార్యక్రమాలలో సిబ్బంది మరియు స్వయం సహాయక సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖలు

ముఖ్యంగా అగ్రికల్చర్, ఫిషరీస్, లేబర్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వెటర్నరీ డిపార్ట్మెంట్, తదితర శాఖల వారు హాజరై తమ శాఖలలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలపై వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దేగులయ్య , డిపిఎంఐబి డి దానం , ఏరియా కోఆర్డినేటర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, డిపి ఎంయు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# నంద్యాలలో మట్కా మహమ్మారి

**జిల్లా కేంద్రం నంద్యాలలో మట్కా మహమ్మారి విజృంభిస్తోంది. ఈ మట్కా మహమ్మారి భారిన పడి ఎంతో మంది మట్కా రాయుళ్ళు లక్షలు ఆర్జిస్తామన్న దురాశతో కష్టార్జితంను మాయాజాల నెంబర్లపై కట్టి తమ ఇళ్ళను గుల్ల చేసుకుంటున్నారు.పట్టణంలో నడిగడ్డ, సుంకులమ్మ వీధి, ఫరూఖ్ నగర్, కోట వీధి, నబీనగర్, సంజీవనగర్, పెద్దబండ ప్రాంతం, బాలాజీకాంప్లెక్స్, ఎన్‌జీఓస్ కాలనీ, నూనెపల్లె, బొగ్గులైన్, క్రాంతినగర్, నందమూరి నగర్, భూపనపాడు, పోలూరు, ఆలమూరు, పలుకూరు, తొగర్చేడు గ్రామాలతో పాటు గాజులపల్లె, గోపవరం, కోటకొండ, ఎల్లెత్తుల, రుద్రవరం, శిరివెళ్ళ, గోవిందపల్లె, యాళ్ళూరు,వెలుగోడు, సంతజూటూరు,కోవెలకుంట్ల, ఆలీకొండ, పేరుసోముల ప్రాంతాలలో మట్కా బుకీలు ఉండి మట్కారాయుళ్ళతో డబ్బులు కట్టించుకుంటున్నారు.**

**ఇల్లు గుల్ల చేసుకుంటున్న మట్కా రాయుళ్ళు**

**పట్టణంలో పలు కేంద్రాలలో మట్కా నిర్వహణ**

**స్మార్ట్ ఫోన్‌లో చేరిన మట్కా భూతం**

**ప్రతి రోజు కోట్లరూపాయలు మట్కా పాలు**

**పట్టించుకొని పోలీస్ యంత్రాంగం**

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 12, (రిపబ్లిక్ న్యూస్):** ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 12 వరకు మట్కాలో నెంబర్ల గేమ్ నడిపిస్తారు. ఈ గేమ్‌లో భాగంగా ఆ రోజు రాబోయో రెండు నెంబర్లు ముందుగా ఊహించి పందెం కాయ వలపి ఉంటుంది. రెండు నెంబర్లలో మొదటి నెంబర్‌ను ఓపెనింగ్‌గా, చివరినెంబర్‌ను క్లోజింగ్‌గా పిలుస్తారు. ఓపెనింగ్, క్లోజింగ్ నెంబర్‌లపై పందెం కాస్తే రుపాయికి తొమ్మిది రూపాయల 50 పైసలు ఇస్తారు.ఇందులో రెండు రూపాయలుబుకీలు మినహాయించుకొని ఏడు రూపాయలు 50 పైసలు పందెం కాసిన వారికి ఇస్తారు. జోడి నెంబర్ పై కట్టిన వారికి రూపాయికి 95 రూపాయల ప్రకారం చెల్లిస్తారు. వంద రూపాయలలలోపు పందేంలు కాచిన వారికి డబ్బులు ఇచ్చే బుకీలు ఎక్కువ మొత్తం కట్టిన వారికి డబ్బులు ఇవ్వకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. దీంతో దిక్కు తోచని మట్కారాయుళ్ళు ఈ మట్కా పిచ్చితో ముంబై,బళ్ళారి, గోవా,పూణే, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్ళి ఎక్కువ మొత్తాలతో పందెలు ఆడుతుంటారు. ప్రతి రోజు జిల్లాలో కోట్ల రూపాయలు పందెల రూపంలో మట్కా బుకీల చేతికి చేరుతుంది. కానీ వీరు గెలిచిన వారిలో కొందరికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ నెలకు కోట్ల రూపాయలను అక్రమంగా ఆర్జిస్తున్నారు.


### స్మార్ట్ ఫోన్‌లో చేరిన మట్కా భూతం

టెక్నాలజీ భారీగా పెరిగిన తర్వాత ఈ మట్కా భూతం స్మార్ట్ ఫోన్‌లలో చేరడంతో మట్కారాయుళ్ళు పందెంలు కాయడం మరింత సులభతరం అయ్యింది. స్మార్ట్ ఫోన్‌లలోమట్కా ఫన్, సారా 777, గామా 567, రాయల్ మట్కా, ఆర్ ఎస్‌పి మట్కా వంటి పలు యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా మట్కా నెంబర్లపై పందెంలు కాస్తే బుకీలకు ఎటువంటి కమీషన్ చెల్లింపులు లేకుండా గెలిచిన పందెం మొత్తం మట్కా రాయుళ్ళ బ్యాంక్ అకౌంట్ చేరుతుంది. దీంతో ఎక్కువగా యువత వీటిపై ఆకర్షణకు లోనయ్యి అనంతరం అప్పుల పాలయ్యి ఆత్మహత్యలకు

పాల్పడే పరిస్థితి నెలకొంది.

### పట్టించుకొని పోలీస్ యంత్రాంగం

జిల్లాకేంద్రంలో భారీస్థాయిలో బుకీలను పెట్టి ప్రతి రోజు కోట్ల రూపాయలతో మట్కాను నిర్వహిస్తుంటే పోలీస్ యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మట్కా నిర్వాహకుల నుండి నెల నెల మాముళ్ళు వస్తున్నాయని ఆరోపణలు వినపడుతున్నాయి. అధికార పార్టీ నాయకులకు కూడా ప్రతి నెల లక్షల రూపాయలు అందిస్తున్నట్లు పుకార్లు షికార్ చేస్తున్నాయి. ఇప్పటి కైన పోలీస్ బాస్ ఈ మట్కా మహమ్మారి పై ఉక్కు పాదం మోపి సామాన్యుల ఇల్లు గుల్ల కాకుండా కాపాడాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com